జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శుక్రవారం 4 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 215 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతిపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

### కాంగ్రెస్ నయవంచన పాలనను

## ప్రజల్లో ఎండగడతాం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల నయవంచన పాలనలో జరిగిన మోసాలను ప్రజల్లో ఎండగట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో నిరసన కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ -

మిగతా2లో

### ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతేడ్చిన రాజ్యం..

# ఎన్నడూ బాగుపడదు

కేసీఆర్ పాలనలో రైతు రాజు.. కాంగ్రెస్ పాలనలో రైతు అధోగతి పాలు

ప్రతి రైతు కుటుంబానికి రూ.6 లక్షల బాకీ పడ్డ కాంగ్రెస్ సర్కార్

రుణమాఫీ, రైతు భరోసా, రూ.500 బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలి

కాళేశ్వరం, ఎస్సారెస్పీ పునర్జీవ పథకాలను వెంటనే వినియోగించాలి

ముదనష్టపు యూరియా యాప్‌లను రద్దు చేసి నేరుగా ఎరువులు సరఫరా చేయాలి

రైతుబీమా ప్రీమియం చెల్లించకుండా అన్నదాతల ప్రాణాలతో చెలగాటమా?

'కాంగ్రెస్ గ్యారంటీల బాకీ కార్డు' ఫ్లెక్సీలు తొలగిస్తే తిరగబడండి

బాల్కొండలో రైతు సదస్సుకు భారీగా తరలివచ్చిన వేలాది మంది అన్నదాతలు



### కాంగ్రెస్ 1000 పాలనలో

## అభివృద్ధి కార్యక్రమాలు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్





**బాల్కొండ,( ముప్కాల్ )సెప్టెంబర్ 3**

బాల్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకొని అనేక సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు అందిస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ మరియు సభ కార్యక్రమంలో టిపిసిసి స్పోర్ట్స్ పర్సన్ సామ రామ్మోహన్ రెడ్డి, - మిగతా2లో

### రైతులు ఆర్గానిక్ పంటలపై

## మక్కువ చూపాలి

ఆర్గానిక్ వరి పంట పరిశీలన.. వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి

ఏవో భాను శ్రీ.. ఏఈఓ రాకేష్ మినుకుల



### హత్యాయత్నం ఇద్దరిపై

## కేసు నమోదు





**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామంలో ప్లాట్ విషయంలో తలెత్తిన వివాదం తీవ్ర ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనలో ఒకరిపై రాళ్ళు, కర్రతో దాడి చేయడంతో గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రామారెడ్డికి చెందిన సుప్పని రవీందర్‌కు అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రంగు రవీందర్ గౌడ్, ఆయన సోదరుడు రంగు రాజశేఖర గౌడ్‌లతో ప్లాట్ విషయంలో గతంలోనూ వివాదాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గురువారం ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో సుప్పని రవీందర్ తనకు చెందిన 600 - మిగతా2లో

# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి ముందస్తు వేడుకలు





**శ్రీకృష్ణుడు, గొల్లభామల వేషధారణలో చిన్నారుల సందడి.. శోభాయాత్రతో ఆకట్టుకున్న విద్యార్థులు**

**బీర్కూర్,ప్రజాజ్యోతి సెప్టెంబర్ 03:** శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని బీర్కూర్ మండల కేంద్రంలో ముందస్తు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో గురువారం చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. పాఠశాలల ప్రాంగణాలు చిన్నారుల కృష్ణుడి వేషధారణలు, గోపికల వేషాలతో సందడిగా మారాయి. శుక్రవారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ప్రభుత్వ సంస్థలకు సెలవు దినం ప్రకటించడంతో బీర్కూర్‌లోని పలు ప్రైవేటు పాఠశాలల్లో గురువారమే ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్, సన్‌వే, సన్‌రైజ్, డాన్‌బాస్కో తదితర పాఠశాలల్లో విద్యార్థులు సంప్రదాయబద్ధంగా శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు.

**కృష్ణుడు, గొల్లభామల వేషధారణతో సందడి**

విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గొల్లభామల వేషధారణల్లో ముస్తాబై పాఠశాలలకు హాజరయ్యారు. చిన్నారులకు కిరీటాలు, నెమలిపింఛాలు, వేణువులు, సంప్రదాయ ఆభరణాలతో అలంకరించడంతో పాఠశాల ప్రాంగణాలు గోకులాన్ని తలపించాయి. చిన్నారుల ముద్దుముద్దు వేషధారణలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పలు పాఠశాలల్లో విద్యార్థులు కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ శ్రీకృష్ణుని లీలలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. భక్తిగీతాలు, కృష్ణుడి పాటలకు చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేయడంతో వేడుకలు సందడిగా సాగాయి.

**గ్రామంలో శోభాయాత్ర**

సన్‌వే పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గొల్లభామల వేషధారణలతో బీర్కూర్ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని స్మరిస్తూ భక్తిగీతాలు ఆలపిస్తూ, ఉత్సాహంగా ముందుకు సాగారు. శోభాయాత్రను చూసేందుకు గ్రామస్థులు రహదారుల వెంట నిలబడి చిన్నారులను ఆసక్తిగా తిలకించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో పలువురు తల్లిదండ్రులు, గ్రామస్థులు వారి చిత్రాలను, వీడియోలను తీసుకున్నారు. శోభాయాత్ర సాగినంతసేపు పండుగ వాతావరణం నెలకొంది.

**ఉట్టి కొట్టేందుకు పోటీ**

శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పాఠశాలల వద్ద ఏర్పాటు చేసిన ఉట్టిని కొట్టేందుకు విద్యార్థులు పోటీపడ్డారు. ఒకరికి మించి మరొకరు ఉత్సాహంగా ప్రయత్నిస్తూ ఉట్టి కొట్టడంతో అక్కడ నవ్వులు, కేరింతలు మార్మోగాయి. విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. పండుగల ప్రాధాన్యత, శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు, ధర్మ పరిరక్షణ వంటి అంశాలను విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయడంతో పాటు పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక విశిష్టతను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. మొత్తంగా బీర్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు చిన్నారుల సందడి, వేషధారణలు, కోలాటాలు, శోభాయాత్ర, ఉట్టి కొట్టే కార్యక్రమాలతో కన్నులపండుగగా సాగాయి. విద్యార్థుల ఉత్సాహంతో పాఠశాలలు, ప్రధాన వీధుల్లో పండుగ వాతావరణం నెలకొంది.

# డీజేలకు అనుమతి లేదు
## డీఎస్పీ శ్రీనివాస్ రావు



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -3(ప్రజా జ్యోతి )** రానున్న వినాయక ఉత్సవాలకు ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు.గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలోని ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎవరూ డీజేలు నిర్వహించరాదని, నిబంధనలు అతిక్రమించి ఎవరైనా డీజే నిర్వహించినట్లయితే డీజే సౌండ్ సిస్టమ్ ను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధ్వని కాలుష్యనికి కారణమవుతున్న డిజేలను ఉపయోగించడం వల్ల పండగ వాతావరణం దెబ్బతినతుందని చెప్పారు. అందుకే ముందస్తుగా వినాయక మండపల నిర్వాహకుల నుంచి ఎలాంటి అడ్వాన్స్ లు తీసుకోవద్దని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసుల సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి ఎస్ఐ రాజు, నాగిరెడ్డిపేట్ ఎస్ఐ భార్గవ్, లింగంపేట్ ఎస్ఐ దీపక్ పాల్గొన్నారు.

# నానో యూరియా వాడకంపై రైతులకు ప్రయోగాత్మక అవగాహన



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -3(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండల పరిధిలోని జంగమయిపల్లి గ్రామంలో గురువారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటలో నానో యూరియా వాడకంపై రైతులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన రైతు కురుమ సాయిలు వరి పొలంలో ఈ ప్రయోగాన్ని చేపట్టారు. సాధారణ యూరియా వాడిన ప్లాటు, నానో యూరియా వాడిన ప్లాటు మధ్య దిగుబడిలో ఎలాంటి తేడా ఉంటుందో రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించారు.డ్రోన్ స్ప్రేయర్ ద్వారా వరి ప్రయోగ ప్లాట్లలో నానో యూరియా, నానో ఫాటాష్ పిచికారీ చేసి రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. వరి పంటలో యూరియా వాడకుండా నానో యూరియా వాడటం వల్ల భూసారం దెబ్బతినకుండా, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని అధికారులు వివరించారు.అనంతరం వరి పంట ప్రయోగాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఆత్మ పీడీ మహిత, సాంకేతిక వ్యవసాయ అధికారి సుస్మిత పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సుధా మాధురి, మండల వ్యవసాయ అధికారి శోభ, ఏఈఓ రాజా గౌడ్, జంగమయిపల్లి గ్రామ సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ సిద్ధిరాములు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఎన్‌కెలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

## విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే లక్ష్యం: పోచారం





**బాన్సువాడ, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 3:** శ్రీ రామ్ నారాయణ కేడియా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి హాజరై నూతన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైనదని, క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యతో పాటు నైపుణ్యాలను పెంపొందించుకొని సమాజానికి, దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు





బంగారు బాటలు వేయడమే తన లక్ష్యమని, నాణ్యమైన విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంగాధర్, కళాశాల కమిటీ సభ్యులు, బాన్సువాడ పట్టణ, గ్రామీణ మండల నాయకులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్ష నాయకులతో సమావేశం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, రెవెన్యూ శాఖ అధికారులు, ఎన్నికల విభాగ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ప్రభాకర్ మాట్లాడుతూ నో మ్యాపింగ్, అనామలీస్ కేటగిరీలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసుల పురోగతిని వివరించారు. నియోజకవర్గంలోని మొత్తం 283 పోలింగ్ కేంద్రాల పరిధిలో 56,460 నోటీసులు జారీ చేయగా, 02.09.2026 మధ్యాహ్నం 2:30 గంటల వరకు 28,414 నోటీసులు (50.33) పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా 28,046 నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇప్పటివరకు 4,086 మందికి విచారణ పూర్తయ్యిందని, 7,856 మందికి విచారణ గడువు ముగిసిందని వివరించారు. అలాగే ఫారం-6, ఫారం-7, ఫారం-8 ల ప్రస్తుత స్థితిని ఆర్డీఓ వివరించారు. 17-08-2026 నుండి 01-09-2026 వరకు కొత్త ఓటు నమోదు (ఫారం -6) కింద 212, సవరణల (ఫారం -8) కింద 186 దరఖాస్తులు వచ్చాయని, మొత్తం 398 ఫారాలలో 334 ఇంకా ప్రాసెసింగ్ దశలో ఉన్నాయని తెలిపారు. వాటిలో 21 బీఎల్‌ఓకి కేటాయింపు జరిగిందని, 34 ఫీల్డ్ వెరిఫైడ్ పూర్తయ్యాయని వివరించారు. నోటీసు అందిన ప్రతి వ్యక్తి హియరింగ్ రోజున తప్పనిసరిగా వ్యక్తిగతంగా గానీ, లేదా తమ దగ్గరి కుటుంబ సభ్యుల ద్వారా గానీ హాజరై పూర్తి సమాచారం అందించాలని సూచించారు. తప్పుడు సమాచారం ఇవ్వరాదని, హాజరు కాని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, హియరింగ్‌కు హాజరు కాని ఓటర్ల వివరాలు పై అధికారులకు నివేదించబడతాయని హెచ్చరించారు.అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా చూడడమే తమ లక్ష్యమని, తమ ఓటును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అన్ని రాజకీయ పార్టీల నేతలు, సర్పంచులు గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆర్డీఓ విజ్ఞప్తి చేశారు.

# డీజే ఆపరేటర్లకు కౌన్సిలింగ్

--గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజే ఆపరేటర్లకు కౌన్సెలింగ్

--సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరయ్య




**సదాశివనగర్, సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి)** రాబోయే గణేష్ చతుర్థి ఉత్సవాల నేపథ్యంలో సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీజే ఆపరేటర్లకు గురువారం సదాశివనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరయ్య. ఎస్సై పుష్పరాజ్. సమక్షంలో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే ఆపరేటర్లకు గణేష్ ఉత్సవాల సమయంలో డీజే నిర్వహణకు సంబంధించి ప్రభుత్వ నిబంధనలు, అనుమతులు, నిర్ణీత సమయపాలన మరియు శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సీఐ వీరయ్య సూచించారు. అదేవిధంగా, ఉత్సవాల సమయంలో డీజే లకు సంబంధించి ముందస్తు బుకింగ్స్ చేసుకునే సమయంలో నిబంధనలను పాటించడం అనుమతులు లేకుండా డీజే లు నిర్వహించడం వల్ల ఎదురయ్యే చట్టపరమైన చర్యలు మరియు న్యాయపరమైన పరిణామాల గురించి డీజే ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని డీజే ఆపరేటర్లకు సూచించారు.


# మరో ఉద్యమం చేసి కెసిఆర్‌ను సీఎం చేయాలి



**సదాశివనగర్, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి)** ఉద్యమకారులందరం మరోసారి ఉద్యమం చేసి తెలంగాణ ప్రజలను కాపాడుకోవడానికి కేసీఆర్ ను ముఖ్యమంత్రి చేయవలసిన బాధ్యత ఉద్యమకారులపై ఉందని సిరిసిల్ల జిల్లా బారాస పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య. అన్నారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ మల్లన్న గుట్ట వద్ద మలిదశ ఉద్యమకారుడు మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు. ను బాన్సువాడ నుంచి సిరిసిల్ల వైపు వెళ్తున్న తోట ఆగయ్య. మాజీ జెడ్పిటిసి ని స్నేహపూర్వకంగా కలిసి నాడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి మనమందరం కలిసి ఉద్యమం చేశామని నేడు మరోసారి తెలంగాణను కాపాడుకోవడానికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఉద్యమించి కెసిఆర్ ను సీఎంగా చూడాలన్నారు. రాష్ట్రం సాధించడమే కాకుండా తెలంగాణ ప్రజలు గౌరవంగా బతకాలని కెసిఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని దాంతో దేశంలోని తెలంగాణ మొదటి స్థానానికి ఎగబాకిన విషయం తెలిసిందె ప్రజలకు మోసం మాటలు చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీని గద్దె దించడానికి ప్రతి ఒక్కరు నడుము బిగించాలన్నారు. అప్పుడు సిద్దిపేట ఎమ్మెల్యే కరీంనగర్ ఎంపీ ఉప ఎన్నికల కోసం ఆ ప్రాంతానికి వచ్చి రాజేశ్వరరావు ఆయన తోటి కార్యకర్తలతో చేసిన పనిని చేయాలని కోరారు. మాజీ జెడ్పిటిసి తో పాటు గాంధారి మాజీ ఎంపీపీ వజీర్. శివాజీ రావు. జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు మోహినుద్దీన్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు గడీల భాస్కర్, మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు, నాయకులు మరికంటి భుచ్చయ్య, రాం రెడ్డి, బాల్ రెడ్డి, నర్సా రెడ్డి, బుచ్చి రెడ్డి, బీరయ్య తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# జుక్కల్‌లో ఆహార భద్రతాధికారి తనిఖీలు





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** నిబంధనలు పాటించని ఆహార వ్యాపార సంస్థలపై చర్యలు -- ఆహార భద్రతాధికారి విక్రమ్,జుక్కల్ పట్టణంలో ఆహార భద్రతాధికారి విక్రమ్ ఆధ్వర్యంలో గురువారం కిరాణా, డిస్ట్రిబ్యూషన్ షాపులు, బేకరీలు, స్వీట్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా పలు ఆహార వ్యాపార సంస్థలు ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అదేవిధంగా కొన్ని ఆహార ఉత్పత్తులపై లేబుల్ నిబంధనలు పాటించకపోవడం, తయారీ తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ వంటి వివరాలు లేకపోవడాన్ని గుర్తించి, సంబంధిత వ్యాపారులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. బేకరీల్లో అపరిశుభ్ర వాతావరణం ఉన్నట్లు గుర్తించడంతో సంబంధిత నిర్వాహకులకు మెరుగుదల నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆహార భద్రతాధికారి విక్రమ్ మాట్లాడుతూ, ఆహార వ్యాపార సంస్థల నిర్వాహకులు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ పొందాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయ సమయంలో పరిశుభ్రతా ప్రమాణాలను పాటించాలని తెలిపారు. ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై తయారీ తేదీ, గడువు తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ నంబర్ తదితర తప్పనిసరి వివరాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా జిల్లాలో ఆహార వ్యాపార సంస్థలపై తనిఖీలు కొనసాగుతున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో తనిఖీలను మరింత ముమ్మరం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆహార వ్యాపార సంస్థల నిర్వాహకులు అధికారుల సూచనలు పాటించి, పరిశుభ్రతా ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని ఆహార భద్రతాధికారి విక్రమ్ సూచించారు.

# డెంగ్యూ కేసు నిర్ధారణ అప్రమత్తమైన వైద్య సిబ్బంది

వైద్య శిబిరాలు నిర్వహణ

వైద్యాధికారి డాక్టర్ సురేష్





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ఆరోగ్య కేంద్రం పరిధిలోని మెడికల్ ఆఫీసర్ డా. ఎం. సురేష్ ఆధ్వర్యంలో గురువారం గొల్లపల్లి మరియు అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ పంచాయతీలలో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరాలలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలను గుర్తించి అవసరమైన వారికి చికిత్స మరియు ఆరోగ్య సూచనలు అందించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు మరియు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.జ్వర సర్వే మరియు డెంగ్యూ నివారణ చర్యలు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలచే జ్వర సర్వే నిర్వహించబడింది. జ్వర లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి, అవసరమైన వారికి తదుపరి వైద్య పరీక్షలు చేయించేందుకు సూచనలు ఇవ్వడం జరిగింది.అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో ఒక డెంగ్యూ కేసు పాజిటివ్‌గా గుర్తించబడింది. ఈ కేసు ఉన్న ఇంటిని మెడికల్ ఆఫీసర్ డా. ఎం. సురేష్ మరియు ఆరోగ్య సిబ్బంది సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. డెంగ్యూ వ్యాధి వ్యాప్తికి కారణమయ్యే దోమల నియంత్రణలో భాగంగా బాధిత ఇంటిలో పైరెత్రం స్ప్రే నిర్వహించారు. అదేవిధంగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల ఉత్పత్తి కేంద్రాలను తొలగించాలని, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

ఆర్.ఎం.పి లతో సమావేశం...!

అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో పనిచేస్తున్న ఆర్.ఎం.పి లతో మెడికల్ ఆఫీసర్ డా. ఎం. సురేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో జ్వరాలు, డెంగ్యూ మరియు ఇతర సీజనల్ వ్యాధుల అనుమానిత కేసులను గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు.అనుమానిత డెంగ్యూ, మలేరియా మరియు ఇతర జ్వర కేసులను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన పరీక్షలు మరియు చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయాలని ఆర్.ఎం.పి లకు సూచించారు. ప్రజలకు వ్యాధులపై సరైన ఆరోగ్య అవగాహన కల్పించడంలో ప్రభుత్వ ఆరోగ్య శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్లూరు ఎల్లారెడ్డి సర్పంచ్ ఈ. నరసింహ, పాలకవర్గ సభ్యులు, హెల్త్ ఎడ్యుకేటర్ జార్జ్, టెక్నీషియన్ పవన్, హెచ్ఇఓ నవీన్, డి ఎం ఓ కార్యాలయం, కామారెడ్డి, ఇతర ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.గొల్లపల్లి లో మెడికల్ ఆఫీసర్ డా. రమ్యశ్రీ, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో జ్వరాలు మరియు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అప్రమత్తత పెంచడంతో పాటు, వ్యాధుల ముందస్తు గుర్తింపు, నివారణ మరియు నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయడం జరిగింది అని అన్నారు.

## కల్లూరి గంగయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** కోటాల్‌పల్లి గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కల్లూరి గంగయ్య తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ గురువారం కోటాల్‌పల్లి గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కల్లూరి గంగయ్యతో పాటు కుటుంబ సభ్యులను కలిసి మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ కుటుంబంలో పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరమైన విషయమని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. కోటాల్‌పల్లి గ్రామంలో పార్టీ నాయకుడు, వార్డు సభ్యుడి కుటుంబంలో జరిగిన విషాదాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కూడా పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కొంతసేపు కుటుంబ సభ్యులతో ఉండి వారి బాధను పంచుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కోటాల్‌పల్లి గ్రామ సర్పంచ్ ఆకుల శ్యాం కుమార్ పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

??

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**దేవునిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా వన మహోత్సవం**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, మొక్కల ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పాఠశాల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాల పరిసరాల్లో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా కిషన్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు, మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేటి విద్యార్థులు మొక్కల ప్రాధాన్యతను తెలుసుకొని వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తన ఇంటి పరిసరాల్లో, పాఠశాల ఆవరణలో, అందుబాటులో ఉన్న ప్రదేశాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటికి క్రమం తప్పకుండా నీరు అందిస్తూ సంరక్షించినప్పుడే వన మహోత్సవం కార్యక్రమం లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. చెట్ల వల్ల స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం లభించడంతో పాటు వర్షపాతం, పర్యావరణ సమతుల్యతకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పచ్చదనం పెంపొందించడంలో విద్యార్థులు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో అవసరమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం, శ్రీనివాస్, సాయిలు, రమేష్, నవీన్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి భాగస్వామ్యంతో వన మహోత్సవ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

## కిష్టాపూర్‌లో ఎస్ఐఆర్ ఓటరు జాబితా పరిశీలన

**180వ బూత్‌లో తుది జాబితాపై అధికారుల పరిశీలన**



**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 03:** కిష్టాపూర్ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ఫైనల్ లిస్ట్ ప్రక్రియలో భాగంగా కిష్టాపూర్ గ్రామంలోని 180వ బూత్‌ను బీర్కూర్ మండల ఎంఆర్ఓ సహాయ సింగ్ పరిశీలించారు. ఓటరు జాబితాలోని వివరాలు, నమోదు ప్రక్రియకు సంబంధించిన అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్ పరిధిలోని ఓటరు జాబితా, సంబంధిత రికార్డులను పరిశీలిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా తుది జాబితా సిద్ధం చేయడంపై దృష్టి సారించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మానెవ్వ గంగొండ, బీఎల్ఓ సంతోష్, బూత్ ఇన్‌చార్జి రుచిత, మాజీ ఎంపీటీసీ అంజయ్య , వార్డు సభ్యుడు గోపాల్, కాంగ్రెస్ నాయకులు చందు గౌడ్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు విస్మరిస్తున్న పలు ప్రైవేట్ స్కూళ్లు పట్టించుకోని అధికారులు

**నస్రుల్లాబాద్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 3:** నస్రుల్లాబాద్ మండలంలో అధికారిక లెక్కల ప్రకారం నాలుగు ప్రైవేట్ స్కూళ్లు ఉండగా వాటిలో సుమారు 1,500 వరకు విద్యార్థులు చదువుతున్నారు. వీటిలో 50మంది వరకు ఉపాధ్యాయులు విద్యబోధన చేస్తున్నారు. ఇందులోనూ పలు పాఠశాలలు చాలా వరకు బోగస్ లెక్కలు చూపుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. పలుచోట్ల ప్రైవేట్ పాఠశాలలు చిన్న రేకుల షెడ్లలోనూ వసతులు లేకుండా నిర్వహిస్తున్నారనే విమర్శలు సైతం ఉన్నాయి. పలు ప్రైవేట్ పాఠశాలల తీరుపై ప్రత్యేక కథనం. విద్యార్థులకు సరిపడా క్లాస్ రూములు, టాయిలెట్లు, కనీసం గాలి, వెలుతురు ఉండటం లేదని, లైబ్రరీలు, సైన్స్ ల్యాబులు ఉండటం లేదు. పలు పాఠశాలలో ఇంటర్, డిగ్రీ వారితోనే క్లాసులు చెప్పిస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. దీనికి వారికి రూ. ఆరు నుంచి, రూ.15వేల లోపు జీతాలు ఇస్తున్నారు.

**అనుమతులు ఇలా...**

కొత్తగా పాఠశాల ప్రారంభించాలంటే... ప్రాథమిక, ప్రాథమికొన్నత వరకు రూ. పది వేలు, ఉన్నత పాఠశాలకు రూ. 20వేలు ఫీజు కట్టాలి. ఇక రెన్యువల్ గుర్తింపు కోసం ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలకి కేవలం రూ. 2,500, ఉన్నత పాఠశాలకు 5వేలు మాత్రమే వసూలు చేస్తున్నారు. విచిత్రమేమిటంటే.. ఏకంగా 18ఏండ్ల కింద అంటే 2008లో నిర్ణయించిన ఈ ఫీజుల రేట్లను ఇప్పటి వరకు అసలు మర్చనేలేదు. కానీ, ఆయా పాఠశాలలో విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులు మాత్రం ఏకంగా పది నుంచి 20రెట్లు పెరిగాయి. అప్పట్లో రూ. 5వేలు వసూలు చేస్తే, ఇప్పుడు కనీసం రూ.50వేల దాకా తీసుకుంటున్నారు.

**ఫైర్ నిబందనల్లోనూ జిమ్మికులు...**

నిబంధనలు అమలులో అధికారుల తీరు విచిత్రంగా ఉంది. 2009 కంటే ముందు ఏర్పాటైన పాఠశాలకు ఫైర్ ఎన్‌ఓసీలు అవసరం లేదని, ఆ తరువాత ఏర్పాటు చేసిన పాఠశాలలకే ఫైర్ ఎన్‌ఓసి ఉండాలనే నిబంధన పెట్టారు. ఈ ఫైర్ ఎన్‌ఓసీలకు ఏడాది మాత్రమే వ్యాలిడిటీ ఉన్నప్పటికీ పాఠశాలలకు మాత్రం ఏకంగా ఐదేండ్ల వరకు ఇస్తున్నారనే ఆరోపణలున్నాయి. రెన్యూవల్ టైమ్లో అధికారులకు ముడుపులు ముట్టచెప్పి తనిఖీలన్నీ మమ అన్పిస్తున్నారనే ఆరోపణలు సైతం ఉన్నాయి. చిన్న పిల్లలు చదివే పాఠశాలలో అధికారులు నిర్లక్ష్యంగా ఉండటంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం పాత జీవోలను సవరించి, కొత్త జీవోల ప్రకారం నిబంధనలు రూపొందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నాయి

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి

స్మార్ట్ రేషన్ కార్డులతో పారదర్శకత పెరుగుతుంది: పోచారం





**నస్రుల్లాబాద్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 3:** నస్రుల్లాబాద్ మండలం కాంశేట్‌పల్లి గ్రామంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు తన చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత, సమర్థత పెరుగుతుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో నస్రుల్లాబాద్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి





**మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, ప్రేమ పేరుతో మోసాలపై పోలీస్ కళాబృందం అవగాహన**

**రెడ్డిపేట్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** రామారెడ్డి విద్యార్థులు చిన్న వయస్సులోనే చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని విద్యపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని పోలీస్ కళాబృందం సభ్యులు సూచించారు. మైనర్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, ప్రేమ పేరుతో జరిగే మోసాలు, మైనర్లపై జరిగే నేరాలు, మానవ అక్రమ రవాణా తదితర సామాజిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రామారెడ్డి మండలం రెడ్డిపేట్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, రామారెడ్డి సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ మురళి సూచనలతో పోలీస్ కళాబృందం సభ్యులు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. సాధారణంగా విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరాల బారిన పడకుండా పాటించాల్సిన భద్రతా చర్యలను వివరించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం**

ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాను ఉపయోగించేటప్పుడు ఎంతో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా వేదికల్లో తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు వంటి సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా సైబర్ నేరాల టోల్‌ఫ్రీ నంబర్ 1930కు సమాచారం అందించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని పోలీస్ కళాబృందం సభ్యులు సూచించారు. చెడు స్నేహాల కారణంగా కొంతమంది యువత మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని, ఒక్కసారి అలవాటైతే చదువు, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు. మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు 1908 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

**మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం**

మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు వాహనాలు ఇస్తున్నప్పుడు కూడా వయస్సు, చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. చిన్న వయస్సులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రాణనష్టం మాత్రమే కాకుండా కుటుంబ సభ్యులకు, ఇతరులకు కూడా ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని వివరించారు.

**ప్రేమ పేరుతో మోసాల పట్ల జాగ్రత్త**

విద్యార్థులు సోషల్ మీడియా ద్వారా పరిచయమయ్యే అపరిచిత వ్యక్తులను గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. ప్రేమ పేరుతో మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ప్రవర్తించినా, బెదిరించినా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

మైనర్లపై జరిగే నేరాలపై అవగాహన

మైనర్లపై జరిగే నేరాల విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా పరిస్థితులు ఎదురైతే భయపడకుండా నమ్మకమైన పెద్దలకు విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు దానిని దాచిపెట్టడం కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల సహాయం తీసుకోవాలని తెలిపారు.

మహిళలు, బాలికలకు సంబంధించిన సమస్యలపై సహాయం కోసం షీ టీమ్ నంబర్ 8712686094ను సంప్రదించవచ్చని వివరించారు. అత్యవసర సమయంలో 100/112కు కాల్ చేయాలని సూచించారు.

**మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక అవగాహన**

కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ రాజేందర్ మానవ అక్రమ రవాణా అంశంపై విద్యార్థులకు వివరించారు. అపరిచితులు చెప్పే ఆకర్షణీయమైన మాటలను నమ్మి ఎవరితోనూ వెళ్లకూడదని, ఉద్యోగాలు, డబ్బులు లేదా ఇతర ప్రయోజనాల పేరుతో తెలియని వ్యక్తులు చేసే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద పరిణామాలు కనిపిస్తే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

**మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి**

విద్యార్థులు మూఢనమ్మకాలను నమ్మకుండా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పోలీస్ కళాబృందం సభ్యులు సూచించారు. ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా పరిశీలించి, నిజానిజాలను తెలుసుకున్న తర్వాతే నమ్మాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచి విషయాలకు వినియోగించుకోవాలని, చదువులో రాణించేందుకు టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**మాటలు, పాటలతో ఆకట్టుకున్న కళాబృందం**

పోలీస్ కళాబృందం సభ్యులు కేవలం ప్రసంగాలకే పరిమితం కాకుండా మాటలు, పాటలు, కళారూపాల ద్వారా విద్యార్థులకు సందేశాన్ని అందించారు. వివిధ సామాజిక సమస్యలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించడంతో విద్యార్థులు ఆసక్తిగా కార్యక్రమాన్ని వీక్షించారు. చిన్న తప్పిదం కూడా భవిష్యత్తులో సమస్యలకు దారితీయవచ్చని, అందువల్ల ప్రతి అడుగులోనూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి మాటలను పాటిస్తూ చదువుపై దృష్టి పెట్టాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని పోలీస్ కళాబృందం సభ్యులు పిలుపునిచ్చారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లు, నేరాలకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు. శేషారావు, పోలీస్ కానిస్టేబుళ్లు ప్రభాకర్, యు. సాయిలు పాల్గొని మాటలు, పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణాపై పీసీ రాజేందర్ వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సత్యం, స్వామి, రమేష్తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు.

# రైతులు ఆర్గానిక్ పంటలపై మక్కువ చూపాలి



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో రైతు కందూరి బాలరాజు ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేస్తున్న వరి పంటను జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు కందూరి బాలరాజు తనకున్న వ్యవసాయ భూమిలో 30 గుంటల విస్తీర్ణంలో ఆర్గానిక్ పద్ధతిలో వరి పంటను సాగు చేస్తున్నట్లు తెలిపారు. పంటలో వేప కషాయం, వేప పిండి, ఆవు మూత్రంతో తయారు చేసిన కషాయాలను వినియోగిస్తున్నట్లు వివరించారు. ఆర్గానిక్ సాగు విధానాలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించి, రైతును అభినందించారు.

**సన్న రకం వరి విత్తనాల నమోదు..!**

అదే విధంగా సన్న రకం వరి పంట సాగు చేసిన రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సూచించారు. ఈ ఆన్‌లైన్ నమోదు ప్రక్రియకు 10.09.2026 చివరి తేదీ అని తెలిపారు. రైతులు గడువులోగా తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

**డిజిటల్ క్రాప్ సర్వేపై అవగాహన..!**

డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక సర్వేయర్‌ను నియమించడం జరిగిందని అధికారులు తెలిపారు. నియమిత సర్వేయర్‌లు క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి, పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని వివరించారు. రైతులు సర్వేయర్‌లకు అందుబాటులో ఉండి, తమ పొలంలో సాగు చేస్తున్న పంట వివరాలు, పంట రకాలను ఖచ్చితంగా నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు. డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియలో రైతులు తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో డి పి డి, ఏటీఎం ఏ. మహిత, ఏవో రామారెడ్డి భాను శ్రీ, ఏవో టెక్నికల్ సుష్మిత, ఏఈఓ రాకేష్ మినుకుల,గొల్లపల్లి గ్రామ సర్పంచ్,నామాల రవి, ఉప సర్పంచ్ మధుసూదన్, వీడీసీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్,మరియు రైతులు నరేష్ , మల్లయ్య, సర్వేయర్ నటరాజ్ పాల్గొన్నారు.

# వాగ్దేవి విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వాగ్దేవి విద్యాలయంలో ప్రతి సంవత్సరం యధావిధిగా ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తారు. చిన్నారులకు కృష్ణుని వేష ధారణతో అలంకరించి కనువిందుల తో ఉట్టి, ఆట పాటలతో డాన్సులు, మ్యూజిక్ సిస్టం ఎంటర్టైన్మెంట్ లాంటి కార్యక్రమాలను పాఠశాల యాజమాన్యం నిర్వహించారు.

**బాల కృష్ణుని అలంకరణ....!**

పిల్లలకు ధోతి, నెమలి పించం ఉన్న కిరీటం, చేతిలో పిల్లనగ్రోవి (మురళి) ధరింపజేసి “చిన్ని కృష్ణుడు” లేదా “రాధ” రూపాల్లో అలంకరించడం ఆనవాయితీ.

**కృష్ణుడి అడుగులు..!**

పాఠశాల ఆవరణంలో బియ్యం పిండితో చిన్న కృష్ణుడి పాదాల గుర్తులు వేసి, స్వామివారు పాఠశాలకు వస్తున్నట్లుగా సంబరపడతారు. ఉట్టి కొట్టడం పిల్లలందరూ కలిసి ఉట్టిని కొట్టే ఆట ఆడటం ఈ పండుగలో అత్యంత ఉత్సాహభరితమైన ఘట్టం.?ఇష్టమైన నైవేద్యాలు చిన్ని కృష్ణునికి ఎంతో ఇష్టమైన అటుకులు, వెన్న, పాలు, పెరుగు మరియు బెల్లంతో చేసిన పిండివంటలను నైవేద్యంగా సమర్పిస్తారు.

**కథలు చెప్పడం...!**

కాళీయమర్ధనం, పూతన సంహారం, గోవర్ధన గిరిని ఎత్తడం వంటి బాలకృష్ణుని సాహస కథలను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం. వారి సిబ్బంది పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం ఇద్దరి పై కేసు నమోదు

-మొదటిపేజీ తరువాయి



చదరపు గజాల స్థలంలో హద్దురాళ్లు పాతుతున్న సమయంలో రంగు రవీందర్ గౌడ్, రాజశేఖర గౌడ్ అక్కడికి వచ్చారు.హద్దురాళ్లు ఎందుకు పాతుతున్నావంటూ రవీందర్‌తో వారు వాగ్వాదానికి దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.అనంతరం ఇద్దరు అన్నదమ్ములు కలిసి అతనిపై దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.రాజశేఖర గౌడ్ వెనుక నుంచి సుప్పని రవీందర్‌ను పట్టుకోగా, రంగు రవీందర్ గౌడ్ అక్కడ ఉన్న రాయితో అతని తలపై కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.దీంతో సుప్పని రవీందర్ తలకు తీవ్రంగా రక్తగాయమైంది.

# విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ





**గాంధారి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఎస్సీ వాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కవి, రచయిత మోతీలాల్ ఆరెకటిక ముఖ్య అతిథిగా హాజరై తన సొంత ఖర్చులతో విద్యార్థులందరికీ నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా మోతీలాల్ ఆరెకటిక మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించాలని సూచించారు. విద్యార్థులకు తన వంతు సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నోట్‌బుక్స్, పెన్నులు అందించిన మోతీలాల్ ఆరెకటికకు పాఠశాల ఉపాధ్యాయురాలు స్వప్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పెద్దబూరి రాములు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి జెడ్పీ సీఈఓ పరిశీలన





**గాంధారి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను జెడ్పీ సీఈఓ చందర్ నాయక్ గురువారం పరిశీలించారు. బుర్గుల్, కరక్‌వాడి, గాంధారి గ్రామపంచాయతీలను సందర్శించి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుర్గుల్ గ్రామపంచాయతీలో ఎస్‌హెచ్‌జీ భవన నిర్మాణం, కమ్యూనిటీ ప్లాంటేషన్ పనులకు మార్కౌట్ ఇచ్చారు. అనంతరం కరక్‌వాడి గ్రామపంచాయతీలో డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్, కమ్యూనిటీ సోక్‌పిట్ పనులను పరిశీలించారు. పనుల నాణ్యతతో పాటు పురోగతిపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. గాంధారి గ్రామపంచాయతీలో ఎస్‌బీఎం కింద నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (సీఎస్‌సీ) పనులను పరిశీలించిన సీఈఓ, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ రాజేశ్వర్ ఆయా గ్రామాల సర్పంచులు, ఏపీఓ, టీఏఎస్, పీసీఎస్, ఎఫ్ఏఎస్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బిళోజి నాయక్ ఖబర్దార్ ఎమ్మెల్యేపై వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు




**ఎమ్మెల్యే భూపతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు.. సిరికొండలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ**

సిరికొండ, ప్రజా జ్యోతి 3 సిరికొండ మండల కేంద్రంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డిపై నిజామాబాద్ పట్టణానికి చెందిన డాక్టర్ బిళోజి నాయక్ చేసిన వ్యంగ్య, అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిరికొండ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చందర్ నాయక్ మాట్లాడుతూ.. డాక్టర్ బిళోజి నాయక్ తన స్థాయిని మరిచి ఎమ్మెల్యే భూపతిరెడ్డిపై సంస్కారం లేకుండా మాట్లాడటం డాక్టర్ వృత్తికే అవమానకరమన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకుని బాధ్యతాయుతంగా మాట్లాడాలని, లేనిపక్షంలో ఎస్టీ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రోండ్ల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే భూపతిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యేకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కొందరు అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులపై విమర్శలు చేయడానికి కూడా ఒక హద్దు ఉంటుందని, వ్యక్తిగత స్థాయిలో దూషణలకు దిగడం మంచి సంప్రదాయం కాదని గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఇకపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చూస్తూ ఊరుకోబోరని హెచ్చరించారు. మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బాకారం రవి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే భూపతిరెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకుని ప్రజా సమస్యలు, అభివృద్ధిపై మాట్లాడాలని నాయకులు సూచించారు. ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకరమైన విమర్శలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ స్వాగతం పలుకుతుందని, అయితే వ్యక్తిగత దూషణలు, అనుచిత వ్యాఖ్యలను మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రోశీడ్ల గోవర్ధన్ రెడ్డి డిసిసి కార్యదర్శి గొల్ల ఎర్రన్న మండలంలోని పలువురు సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడలే మార్గదర్శకం సర్పంచ్ సండ్రలతశంకర్



**సిరికొండ ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలో గడ్కోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సండ్ర లతా శంకర్ గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్లను అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో యువకులు గంజాయి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడల ద్వారా మానసిక ఉల్లాసము శారీరక దృఢంగా ఉంటారని యువకులకు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సండ్ర లత శంకర్, వార్డ్ మెంబర్స్, వేల్పూర్ గంగారెడ్డి, తలారి హేమంత్, గంభీరావుపేట అఖిల్, కోమేటి గంగాధర్, కరబర్ కాసుల గంగమని యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## కిడ్స్ పార్క్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండమండల కేంద్రంలోని కిడ్స్ పార్క్ స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫర్వీన్ ఉన్నిసా మాట్లాడుతూ చిన్నారులకు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ ఆయేషా ఫాతిమా ,షహనాజ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ అరటి బాలవ్వ మృతి.. అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్




**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి )సెప్టెంబర్ 3:** ఇందల్వాయి మండల కేంద్రంలోని చంద్రాయన్‌పల్లి మాజీ సర్పంచ్ అరటి బాలవ్వబాలవ మృతి చెందారు. ఆయన మృతి విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, బీఆర్ఎస్ రూరల్ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్ గురువారం బాలవ్వ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం ప్రస్తుత సర్పంచ్ రఘును పరామర్శించి, బాలవ్వ మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంటే బీఆర్ఎస్ నాయకులు, మండల అధ్యక్షుడు సిలువరి దాస్, రాష్ట్ర నాయకుడు పాశం కుమార్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బాలవ మృతి పట్ల పలువురు నాయకులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.

## ఎంఆర్‌పిఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక




**ఇందల్వాయి, సెప్టెంబర్ 3, (ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ (ఎం ఆర్ పి ఎస్ ) నూతన మండల కమిటీని గురువారం ఘనంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాసాయిపేట యాదగిరి గారు హాజరవగా, విశిష్ట అతిథిగా రూరల్ ఇంచార్జ్ గంధమల్ల నాగభూషణమ్మ మాదిగ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మండలంలోని మొత్తం 23 గ్రామాలకు గాను 12 గ్రామాల్లో మాదిగ సామాజిక వర్గ ప్రజలు విస్తరించి ఉన్నారని తెలిపారు. ఇందులో 9 గ్రామాల నుండి మాదిగ బహుజన సోదరులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పీ మరియు మహిళా విభాగం నూతన కమిటీల ఎన్నికను దిగ్విజయం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో
మండల ఇంచార్జ్: సంగెం క్రిష్టయ్య మాదిగ సిర్కొండ మండల ఇంచార్జ్: దీపక్ మాదిగ రూరల్ మండల ఇంచార్జ్: యాదాసి శ్రీరాములు మాదిగ సీనియర్ నాయకులు: శివూరి శ్యామ్ మాదిగ
ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎంఆర్‌పిఎస్, ఎమ్మిఎస్పీ మరియు మహిళా విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా...ట్రాక్టర్ పట్టివేత

**ఎఫ్ ఆర్ ఓ- రమేష్**



**గాంధారి, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి )** గాంధారి అటవీ రేంజ్ పరిధిలోని గుర్జాల్ అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను అటవీ శాఖ అధికారులు గురువారం పట్టుకున్నారు. కంపార్ట్మెంట్ నంబర్ 749లో ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించిన అధికారులు స్వాధీనం చేసుకుని గాంధారి రేంజ్ కార్యాలయానికి తరలించారు. అటవీ శాఖ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) రమేష్ మాట్లాడుతూ.. జయరాం అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించి ట్రాక్టర్‌ను పట్టుకున్నామని తెలిపారు. అటవీ ప్రాంతాల్లో అక్రమ రవాణాపై నిఘా మరింత కఠినతరం చేశామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డీఆర్ఓ మొజ్జం అలీ ఖాన్‌తో పాటు అటవీ సిబ్బంది సుల్తానా, అహ్మద్ అలీ, బీట్ అధికారులు నవీన్, వినోద్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అడవుల సంరక్షణ విషయంలో ఎలాంటి అక్రమాలను ఉపేక్షించబోమని అధికారులు స్పష్టం చేశారు.

## గౌరారం కలాన్ లో విద్యార్థులకు దుస్తుల పంపిణీ




**గాంధారి, సెప్టెంబర్ 3 (ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని గౌరారం కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సువర్ణ--అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రతిరోజూ పాఠశాలకు హాజరవుతూ నాణ్యమైన విద్యను అభ్యసించాలని సూచించారు. విద్యతో పాటు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు, నోట్‌బుక్కులను సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్ కృష్ణమూర్తి సూచించారు. పాఠశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొంటూ తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, మాధవి సంగమేష్, సావిత్రి--రవీందర్, మేకల స్వప్న--రమేష్, చాకలి రమేష్, కళ్యాణ్ గౌడ్, పోతరాజు, దత్తు, సాయిరాం, బైరిపోచయ్య, సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన వెల్లుట్ల సర్పంచ్



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -3(ప్రజా జ్యోతి )** గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మానవత్వాన్ని చాటుకున్నారు వెల్లుట్ల గ్రామ సర్పంచ్ సాయిలు పటేల్ గ్రామంలోని నిరుపేద అయిన మంగలి రమేష్ కుటుంబ పరిస్థితి దయనీయంగా ఉంది. రమేష్ భార్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందగా, వారికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని చూసి చలించిన సాయిలు పటేల్, ఎన్నికల సమయంలో తాను సర్పంచ్ గా గెలిస్తే ప్రభుత్వం నుండి పింఛను వచ్చే వరకు తన సొంత కష్టార్జితం నుండి ప్రతి నెల రూ. 2000 ఆర్థిక సాయం చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గెలిచిన నాటి నుండి నేటి వరకు ఆ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. ఈరోజు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఈ నెలకు సంబంధించిన రూ. 2000 లను రమేష్ కుటుంబానికి అందజేశారు. ఇప్పటి వరకు గత 9 నెలలుగా ప్రతి నెలా రూ. 2000 చొప్పున మొత్తం రూ. 18,000 లను తన సొంత డబ్బుతో సహాయం చేశారు. సర్పంచ్ కు గ్రామస్తులు, అభినందించారు.

## 108 సిబ్బంది చొరవ.. చిన్నారికి సకాలంలో వైద్య సహాయం



**గాంధారి, సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి )** గాంధారి మండలం రామ్‌లక్ష్మణ్‌పల్లి గ్రామానికి చెందిన ఏడేళ్ల చిన్నారి అజ్మీర్ కీర్తన కు గురువారం ఫిట్స్ వరుసగా రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే గ్రామానికి చేరుకున్న 108 సిబ్బంది చిన్నారిని పరిశీలించారు. అప్పటికే చిన్నారికి ఫిట్స్ కొనసాగుతుండటంతో ఈఆర్‌సీపీ వైద్యుల సూచన మేరకు ఫిట్స్‌కు సంబంధించిన ఇంజక్షన్ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ సపోర్టు అందించారు. చిన్నారి పరిస్థితి మరింత విషమించకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అత్యవసరంగా కామారెడ్డి ఏహెచ్ ఆసుపత్రికి తరలించారు. సకాలంలో వైద్య సహాయం అందించడంతో చిన్నారి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేకుండా ఆసుపత్రికి చేర్చగలిగారు. ఈ అత్యవసర సేవల్లో ఈఎంటీ సురేష్, 108 పైలట్ ప్రకాష్‌గౌడ్ పాల్గొన్నారు.

# ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతేడ్చిన రాజ్యం.. ఎన్నడూ బాగుపడదు

**ప్రజాజ్యోతి ప్రతినిధి ,వేల్పూర్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతు రాజుగా బతికితే, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతు దగా, మోసానికి గురవుతున్నాడని విమర్శించారు. 'రైతేడ్చిన రాజ్యం.. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ఎన్నడూ బాగుపడదు' అని పేర్కొంటూ, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు వేల్పూర్ ఎక్స్‌రోడ్ వద్ద నిర్వహించిన భారీ రైతు సదస్సులో వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వేలాది మంది రైతులు స్వచ్ఛందంగా తరలిరావడం ప్రభుత్వ విధానాలపై అన్నదాతల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి నిదర్శనమని అన్నారు.

**24 గంటల ఉచిత విద్యుత్ కేసీఆర్ ఘనత**

తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామాల్లో పర్యటించినప్పుడు రైతులు ఎదుర్కొన్న కరెంట్ కోతలు, కాలిపోయిన మోటార్లు, పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలను స్వయంగా చూశామని వేముల గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత, నాణ్యమైన వ్యవసాయ విద్యుత్ అందించిందన్నారు. బాల్కొండ నియోజకవర్గంలో 18 సబ్‌స్టేషన్లు, 45 భారీ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు.

**మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవం**

కేసీఆర్ స్వయంగా రైతు కావడంతో మిషన్ కాకతీయ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 45 వేల చెరువులను పునరుద్ధరించారని తెలిపారు. బాల్కొండ పరిధిలో కప్పలవాగు, పెద్దవాగులపై 45 కిలోమీటర్ల మేర 22 చెక్‌డ్యాంలు నిర్మించి భూగర్భ జలాలను పెంచామని చెప్పారు. ఇటీవల దెబ్బతిన్న చెక్‌డ్యాంలను మరమ్మతు చేయకుండా కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని ఆక్షేపించారు.

**ఎస్సారెస్పీ పునర్జీవ పథకం వినియోగించాలి**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటి కొరతను శాశ్వతంగా తీర్చేందుకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1,900 కోట్లతో ఎస్సారెస్పీ పునర్జీవ పథకాన్ని పూర్తి చేసిందని తెలిపారు. ప్యాకేజీ–21 ద్వారా సారంగాపూర్, మెంట్రాజ్‌పల్లి పంప్‌హౌస్‌లు, భారీ పైప్‌లైన్లు నిర్మించామని పేర్కొన్నారు. ప్రస్తుతం గోదావరిలో నీరు సముద్రం పాలవుతున్నా కాళేశ్వరం పంపులను ఆన్ చేసి చెరువులు, ప్రాజెక్టులను నింపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.



**కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్ష వద్దు**

మేడిగడ్డ వద్ద పిల్లర్లు దెబ్బతిన్న కారణంగా కాళేశ్వరం ప్రాజెక్టును రెండేళ్లుగా నిరుపయోగంగా మార్చారని వేముల ఆరోపించారు. గోదావరి జలాలను వినియోగించకుండా సముద్రం పాలు చేయడం రైతులకు తీరని నష్టమన్నారు. నియోజకవర్గంలోని పలు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను వెంటనే పునరుద్ధరించి చెరువులను నింపాలని డిమాండ్ చేశారు.

**యూరియా యాప్‌లను రద్దు చేయాలి**

ఎరువుల కోసం రైతులు చెప్పులు, పాస్‌బుక్కులు క్యూలైన్లలో పెట్టాల్సిన పరిస్థితి మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఎరువుల కొరతను కప్పిపుచ్చుకునేందుకే యూరియా మొబైల్ యాప్ విధానాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పీఏసీఎస్‌లు, డీలర్ల ద్వారా నేరుగా పుష్కలంగా ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు.

**రూ.6 లక్షల బకాయిలు చెల్లించాలి**

రెండు లక్షల రూపాయల రుణమాఫీ పూర్తయిందని ప్రభుత్వం చెబుతున్నా, రైతు సదస్సులో పలువురు రైతులు తమకు రుణమాఫీ కాలేదని చేతులెత్తి చెప్పారని తెలిపారు. ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి పాత రైతుబంధు సొమ్మును కూడా ఎగ్గొట్టారని ఆరోపించారు. వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు కొన్ని రకాల సన్న వడ్లకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. నాలుగు ఎకరాల రైతు కుటుంబానికి రుణమాఫీ రూ.2 లక్షలు, బోనస్ రూ.3 లక్షలు, రైతు భరోసా బకాయిలు రూ.1 లక్ష కలిపి మొత్తం రూ.6 లక్షల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని వేముల పేర్కొన్నారు.

**'బాకీ కార్డు' ఫ్లెక్సీలు తొలగిస్తే తిరగబడండి**

కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న 'కాంగ్రెస్ గ్యారంటీల బాకీ కార్డు' ఫ్లెక్సీలను తొలగించేందుకు అధికారులు, పోలీసులు ప్రయత్నిస్తున్నారని వేముల ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ప్రజాస్వామ్య హక్కని అన్నారు. ఫ్లెక్సీలను తొలగిస్తే ప్రజలు, రైతులు, కార్యకర్తలు ఐక్యంగా తిరగబడాలని పిలుపునిచ్చారు. అవసరమైతే తానే స్వయంగా వచ్చి అడ్డుకుంటానని, కేసులు పెడితే తనపైనే పెట్టుకోవాలని స్పష్టం చేశారు.

**రైతు సదస్సులో ఎనిమిది తీర్మానాలు**

రైతుల ఆమోదంతో సదస్సులో ఎనిమిది ప్రధాన డిమాండ్లపై ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. అర్హులైన రైతులందరికీ షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా, గత బకాయిల చెల్లింపు, అన్ని పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్, యూరియా యాప్‌ల రద్దు, కాళేశ్వరం--ఎస్సారెస్పీ పునరుద్ధరణ, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పునరుద్ధరణ, రైతుబీమా ప్రీమియం చెల్లింపు వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.

**హామీలు చేలల్లో కనిపించాలి**

రైతు బలపడితేనే తెలంగాణ బలపడుతుందని, ఎన్నికల హామీలు కాంగ్రెస్ నేతల లొడలొడ మాటల్లో కాకుండా రైతుల చేలల్లో ఫలితాల రూపంలో కనిపించాలని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రైతుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అన్నదాతలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యుడు కే.ఆర్. సురేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, పీఏసీఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది రైతులు పాల్గొన్నారు.

# బోధన్ లో గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి సి. పి. సాయి చైతన్య...



**ప్రజా జ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్.. 03.** బోధన్ లైన్స్ క్లబ్ లో గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సి పి. సాయి చైతన్య సర్పంచులకు సూచనలు చేశారు సర్పంచ్ లు , కౌన్సిలర్స్ , గణేష్ మండపాల నిర్వాహకులు , శాంతి కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలి : బోధన్ లో గణేష్ చవితి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం బోధన్ లయన్స్ క్లబ్ ఆడిటోరియం యందు నిర్వహించారు. ఈ సమావేశానికి గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., గారు హాజరై గణేష్ ఉత్సవాల నిర్వహణ , భద్రతా ఏర్పాట్లు , శాంతిభద్రతలు , ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై శాంతి కమిటీ సభ్యులు , గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతమైన , సోదరభావంతో కూడిన శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ అనేది ప్రజలందరినీ ఐక్యం చేసే కార్యక్రమమని , ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ మత సామరస్యాన్ని కాపాడాలని కోరారు. గణేష్ మండపాల నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు , పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ తెలిపారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు , అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ , పార్కింగ్ , జనసందోహం నియంత్రణకు నిర్వాహకులు ప్రత్యేకంగా సహకరించాలని తెలిపారు. మండపాల వద్ద డీజేలు , సౌండ్ సిస్టమ్‌ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన శబ్ద పరిమితులు , సమయ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కూడా నిర్వాహకులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ముందుగా నిర్ణయించిన మార్గాలు , సమయాలను పాటించాలని సూచించారు. నిమజ్జన ఊరేగింపులో పాల్గొనే వారు ఎలాంటి రెచ్చగొట్టే నినాదాలు , వివాదాస్పద చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు , వదంతులను నమ్మవద్దని , ఏదైనా అనుమానాస్పద సమాచారం లేదా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు. ఉత్సవాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని , గణేష్ ఉత్సవాలు మరియు నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా , సురక్షితంగా , విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపడుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా శాంతి కమిటీ సభ్యులు , గణేష్ మండపాల నిర్వాహకులు , ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించి మత సామరస్యాన్ని , శాంతిభద్రతలను కాపాడుతూ గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బోధన్ ఏ.సి.పి శ్రీ శ్రీనివాస్ , ఏ.సీ.పి ట్రాఫిక్ శ్రీ మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , బోధన్ ఎస్.హెచ్.ఓ శ్రీ వెంకటనారాయణ , బోధన్ రూరల్ సీఐ శ్రీ విజయబాబు , రుద్రూర్ సిఐ శ్రీ కృష్ణ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ యాదగిరి , కోటగిరి ఎస్.ఐ శ్రీ శ్రీనివాస్ , రెంజల్ ఎస్ఐ శ్రీ గంగాధర్ , ఎడపల్లి ఎస్.ఐ ఎం రామ వర్ని ఎస్ఐ శ్రీ వంశీకృష్ణ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఇలియాస్ , మున్సిపల్ కౌన్సిలర్లు , సర్పంచులు మరియు సార్వజని గణేష్ మండలి సభ్యులు , గణేష్ మండలి నిర్వాహకులు , ఆర్గనైజర్లు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి ఆపన్నహస్త.



**ముప్కాల్, ప్రజాజోతి,సెప్టెంబర్ 3** చదువుకున్న నాటి స్నేహాన్ని మరువకుండా, అనారోగ్యంతో బాధపడుతున్న తమ పూర్వ మిత్రుడికి అండగా నిలిచి 1990--91 పదో తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు. ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి. గంగయ్య పక్షవాతానికి గురై కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న 1990--91 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ మిత్రుడి పరిస్థితిని తెలుసుకుని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు తమ వంతు సహకారంగా రూ.1,48,000 ఆర్థిక సహాయాన్ని గంగయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న తమ పూర్వ స్నేహితుడిని పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. స్నేహానికి సంవత్సరాలు, దూరాలు అడ్డంకులు కావని, కష్టకాలంలో మిత్రుడికి అండగా నిలవడమే నిజమైన స్నేహానికి నిదర్శనమని అన్నారు. గంగయ్య కుటుంబానికి రానున్న రోజుల్లోనూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆనాటి పూర్వ విద్యార్థులు ఖాళీమొద్దీన్, కమలాకర్, సంజీవ్ థామస్, లింగోజీ, దీపక్, నర్సయ్య, మంజుల, సరిత తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన రూరల్ బిఆర్ఎస్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలంలో ఇటీవల మరణించిన బిఆర్ఎస్ నాయకుల కుటుంబాలను పరమర్శించిన రూరల్ బి ఆర్ఎస్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ పెద్దవాల్గొట్ డాక్టర్ నయీమ్ షేక్ సుబాన గారి నానమ్మ మరియు పందిమడుగు గ్రామానికి చెందిన మాలవత్ రాజేందర్ కుటుంబాలను పరామర్శించారు అలాగే ఈరోజు మరణించిన పోతులూరి సర్పంచ్ మహిపాల్ యాదవ్ తండ్రి మరణించడంతో అంతక్రియల్లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు నారాయణ శ్రీనివాస్, భూషణ్ రెడ్డి, ఆకుల తిరుమల్, పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# చిన్నారి భవజ్ఞకు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు



**ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 3** కోటగిరి. బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడుగా ఉన్న కీర్తిశేషులు వేములపల్లి సత్యం కుటుంబంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేములపల్లి సత్యం రెండో కుమారుడు వేములపల్లి ఆనంద్, శ్రీ జయ దంపతుల కుమార్తె వేములపల్లి భవజ్ఞ మొదటి పుట్టినరోజు వేడుకలకు పోచారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వయంగా చిన్నారి భవజ్ఞకు తన చేతులతో కేక్ తినిపించి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే కుమారుడు పోచారం సురేందర్ రెడ్డి కూడా చిన్నారిని ఆశీర్వదించి నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పాల్గొని చిన్నారి భవజ్ఞకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినారు

# కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ విమర్శలు.



**నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గురువారం బోధన్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ ఆధ్వర్యంలో రైతు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పరిపాలనలో రైతులకు చేసింది ఏమీ లేదని వెయ్యి రోజుల పరిపాలనలో వెయ్యి అబద్ధాలు వెయ్యి మోసాలతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కావున ప్రతి కార్యకర్త ఇట్టి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపగడపకు చేర్చి ప్రజలను చైతన్యవంతులు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు వి నర్సింగ్ రావు, సొసైటీ చైర్మన్ అబ్బన్న మండల సీనియర్ నాయకులు వివిధ మండలాల నాయకులు తాజా మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ హారిజన్స్ పాఠశాలలో ఘనంగా కృష్ణ జన్మాష్టమి వేడుకలు.



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 3** ముప్కాల్ మండల కేంద్రంలోని న్యూ హారిజన్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలో పాఠశాల ఆవరణలో ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భూస రత్నాకర్, ప్రిన్సిపాల్ చంద్ర విలాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విక్టరీ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**డిచ్ పల్లి సెప్టెంబర్ 3** డిచ్ పల్లి మండల కేంద్రంలోని విక్టరీ పాఠశాల లో గురువారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. విక్టరీ పాఠశాల ప్రిన్సిపాల్ సుజా సురేష్. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో వేడుకలను సందడిగా జరుపుకున్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో అలరించగా, వారి సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాములను చేస్తే వారిలో మేధాశక్తి, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల. గంగాధర్ ఉష ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నయవంచన పాలనను ప్రజల్లో ఎండగడతాం

-మొదటిపేజీ తరువాయి

గుప్తా అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజల ఆస్తులకు, భూములకు రక్షణ లేకుండా పోయిందని గణేష్ బిగాల మండిపడ్డారు. ముఖ్యంగా 22 ఏ నిషేధిత జాబితాలో ప్రైవేట్ భూములు చేరడం వల్ల రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 22ఏ జాబితాలో భూములు చేరడంతో వాటిని అమ్ముకోవడం, కొనుగోలు చేయడం, బ్యాంకుల్లో తాకట్టు పెట్టడం వంటి లావాదేవీలు నిలిచిపోతున్నాయని తెలిపారు. 1908 రిజిస్ట్రేషన్ చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రభుత్వ భూములు, దేవాదాయ భూములు, వక్ఫ్ భూములు వంటి రక్షించాల్సిన భూములను నిషేధిత జాబితాలో ఉంచే ఉద్దేశం ఉందని, అయితే ప్రైవేట్ వ్యక్తుల భూములను కూడా అందులో చేర్చడం అన్యాయమని అన్నారు. 2026 ఫిబ్రవరిలో లక్షల ఎకరాల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చిన వ్యవహారంలో అవసరమైన భూములను కాకుండా, అనేక ప్రైవేట్ భూములను కూడా జాబితాలో చేర్చారని గణేష్ బిగాల ఆరోపించారు. ప్రభుత్వ భూములను రక్షించేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోర్టులు సూచిస్తున్న సందర్భంలో, అధికారుల వైఫల్యాల కారణంగా ప్రైవేట్ భూములు 22ఏ లో చేరితే దాని బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. మంత్రి హోదాలో ఉన్న వ్యక్తులు సైతం తమ ఇళ్లు, భూములు 22ఏ జాబితాలో చేరాయని చెబుతున్నారంటే రాష్ట్రంలో భూ రికార్డుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. తాను సుమారు 25 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న గృహం కూడా 22ఏ జాబితాలో ఉన్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. అధికారుల తప్పిదాలకు ప్రజలను బాధ్యులను చేసి, ఇప్పుడు వారు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి కల్పించడం సరికాదన్నారు. తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించుకోవడానికి దరఖాస్తులు చేసుకుని, అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసిందని గణేష్ బిగాల గుర్తు చేశారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కూల్చివేతల భయాన్ని సృష్టిస్తూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారని గణేష్ బిగాల అన్నారు. కంటేశ్వర్ ఆలయ భూముల విషయంలో ఏం జరుగుతోంది? అసైన్మెంట్ భూముల పరిస్థితి ఏమిటి? గూపన్‌పల్లిలోని వక్ఫ్ భూములను 22ఏ లో ఎందుకు చేర్చలేదు? ఏ ఉద్దేశం తో చేర్చలేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రక్షించాల్సిన భూములను వదిలిపెట్టి, సామాన్య ప్రజలు ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న ప్రైవేట్ భూములను 22 ఏ లో చేర్చడం వెనుక ఉద్దేశం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బోధన్ పట్టణంలో దాదాపు 40 శాతం భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రజలు తమ భూములను అమ్ముకోలేక, కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గణేష్ బిగాల తెలిపారు. భూమి అనేది సామాన్య ప్రజల జీవితకాల సంపాదన అని, అలాంటి ఆస్తులపై ప్రభుత్వం స్పష్టత లేకుండా వ్యవహరించడం వల్ల వేలాది కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నా యని అన్నారు. బీఆర్ఎస్ ఎక్కడ ఉందని ప్రశ్నించే వారికి ఈరోజు ధర్నానే సమాధానం అన్నారు. ఈ నిరసనలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్, మాజీ నుడా చైర్మెన్ ప్రబాకర్ రెడ్డి , నగర అధ్యక్షుడు సిర్పరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 4 న మాంసం ఢ బీఫ్ దుకాణాల మూసివేత జీహెచ్ఎంసీ ఆదేశాలు

**హైదరాబాద్,** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని 04 సెప్టెంబర్ 2026న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలతో పాటు రిటైల్ మాంసం ఢ బీఫ్ దుకాణాలను మూసివేయాలని జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసింది. జీహెచ్ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 533(బి) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం, శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలు, మాంసం ఢ బీఫ్ దుకాణాల మూసివేతను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపల్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు.

## చంచల్గూడ - సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు చంచల్ గూడ ? సంతోష్ నగర్ స్టీల్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. రూ.620 కోట్లతో 3.2 కిలోమీటర్ల పొడవు,16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు లేన్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగింది. ముఖ్యమంత్రి ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించి ఫ్లైఓవర్ ను పరిశీలించారు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన.. 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్/అమరావతి:తెలుగు రాష్ట్రాల్లో రాగల కొద్దిరోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం, దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనంతో పాటు బంగాళాఖాతం వరకు విస్తరించిన రుతుపవన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. తెలంగాణలో ఎల్లో అలర్ట్తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముండటంతో 13 జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. రాజధాని హైదరాబాద్‌తో పాటు జగిత్యాల, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని పేర్కొంది. ఏపీలో మూడు రోజుల పాటు వానలుఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో సెప్టెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. పలుచోట్ల ఉరుములు, బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు నమోదయ్యే సూచనలున్నాయని స్పష్టం చేసింది. అధికారుల హెచ్చరికలు × వర్షాల నేపథ్యంలో బంగాళాఖాతం అల్లకల్లోలంగా మారే ప్రమాదం ఉన్నందున సెప్టెంబర్ 3, 4 తేదీల్లో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. × వర్షం కురిసే సమయంలో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, భారీ హోర్డింగ్‌ల కింద నిలబడవద్దని సూచించారు.

## ఇంకుడు గుంతలను పరిశీలించిన కేంద్ర బృందం.

**కమాన్ పూర్** .కమాన్‌పూర్ మండలం పేరపల్లి గ్రామంలో చేపడుతున్న ఇంకుడు గుంతల నిర్మాణాలను కేంద్ర బృందం ప్రతినిధులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు, నిర్వహణ తీరుపై బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ విధిగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంగోని సదయ్య, పంచాయతీ కార్యదర్శి సాయిశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ పోల్దసరి రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సరైన డాక్యుమెంట్లు అప్పగించాలి.

### తహసిల్దార్ వాసంతి.

**కమాన్ పూర్** ఓటరు జాబితాలో సవరణలో భాగంగా నోటీసులు అందిన వారు సరైన డాక్యుమెంట్లు అందజేయాలి అని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి పేర్కొన్నారు. గురువారం కమాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రంగుల సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ఓటర్ సవరణ జాబితాలో భాగంగా నోటీసు అందిన వారు

# కాంగ్రెస్ 1000 పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు

-మొదటిపేజీ తరువాయి

డి సి సి అధ్యక్షుడు నగేష్ రెడ్డి గారు, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రశాంత్ రెడ్డికి ప్రశాంతత దొరకడం లేదని కబ్జాలకు కమిషన్లకు అలవాటు పడ్డ వ్యక్తికి నిజాయితీగా ఉండాలని చెప్తే కష్టమవుతుందని తెలిపారు. పది సంవత్సరాలు ఏలిన బిఆర్ఎస్ పార్టీ నియంతత్వాన్ని ప్రదర్శిస్తే ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛగా ప్రజలు తమ పనులు తాము చేసుకుంటున్నారని అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారత కోసం అమలు చేస్తున్న/ప్రవేశపెట్టిన ముఖ్యమైన పథకాల గురించి వారు వివరించారు:

**మహిళల కోసం ముఖ్యమైన పథకాలు**

**మహాలక్ష్మి పథకం**

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా ఇప్పటికే దాదాపు 12600 కోట్ల పై చిలుకు ప్రభుత్వం =జ కి కట్టింది

అర్హత ఉన్న 50 లక్షల కుటుంబాలకు ?500 లకే గ్యాస్ సిలిండర్ అందించింది.

మహిళా శక్తి పథకం

మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడం.

మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సుల నిర్వహణ/యాజమాన్య అవకాశాలు కల్పించడం.

1000 మహిళా సంఘాల బస్సులను ఆర్టీసీకి అప్పగించే కార్యక్రమం ప్రారంభమైంది;

మరో 3,000 బస్సులను కూడా మహిళా సంఘాలకు అందించే ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించింది.

మహిళా సంఘాలకు 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు,

స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక కార్యకలాపాలు, వ్యాపారాలు నిర్వహించేందుకు సహాయం.

మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది.

**గృహజ్యోతి**

అర్హత ఉన్న 50 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. దీనివల్ల మహిళలతో పాటు కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారం తగ్గింది

**ఇందిరమ్మ ఇండ్లు**

ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి ?5 లక్షల వరకు ఆర్థిక సహాయం, అలాగే అవసరమైన చోట ఇంటి స్థలం కల్పించే కార్యక్రమం

**ఇందిరమ్మ చీరలు**

తెలంగాణలో మహిళలకు చీరలు పంపిణీ చేసే కార్యక్రమం. 2025లో కోటి మంది మహిళలకు కోటి చీరలు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది.

**స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు**

మహిళల రాజకీయ ప్రాతినిధ్యం, నిర్ణయాధికారాన్ని పెంచే చర్యలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది.

ఆరోగ్యశ్రీ

ఆరోగ్యశ్రీ పరిమితిని ?5 లక్షల నుంచి ?10 లక్షలకు పెంచడం జరిగింది. ఇది మహిళలతో సహా అర్హత ఉన్న కుటుంబాలకు పెద్ద వైద్య ఖర్చుల నుంచి రక్షణ కల్పిస్తుంది.

మహిళా సాధికారతపై ప్రధానంగా

ఉచిత బస్సు ప్రయాణం ?500 గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళా శక్తి బస్సులు,ఇందిరమ్మ ఇళ్లు గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారతకు ప్రధానంగా ముందుకు తీసుకెళ్తోంది.

రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తూ ప్రవేశ పెడుతున్న ప్రతీ సంక్షేమ పథకాన్ని మహిళల కోణంలోనే ఆలోచిస్తుంది.

రైతులకు ఏకకాలంలో 22 వేల కోట్ల రుణమాఫీ తో పాటు ప్రతి ఏటా సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ అందిస్తుంది.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం యువత కోసం ఉద్యోగాలు, స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, విద్య, క్రీడలు, పారిశ్రామిక అవకాశాలు వంటి రంగాల్లో పలు కార్యక్రమాలు చేపట్టింది.

యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రధాన పథకాలు

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ

విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు అందించి చదువు ? నైపుణ్యం ? ఉద్యోగం దిశగా అవకాశాలు కల్పించే లక్ష్యం.

పరిశ్రమలతో భాగస్వామ్యంతో ఉద్యోగ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించే విధానం.

౨+శీూా

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ ప్రభుత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టింది.

2024 ఊజ ద్వారా 11,062 ఉపాధ్యాయ పోస్టులకు నియామక ప్రక్రియ నిర్వహించింది.

ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 70, 000 లకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసింది

లి టీఎస్పీఎస్సీ ప్రక్షాళనలి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చి గ్రూప్ వన్,గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, వంటి నియామక పరీక్షలను నిర్వహించే చర్యలు చేపట్టింది.

యువతకు నైపుణ్య శిక్షణ

ఐటీ,బిఎఫ్ఎస్ఐ పరిశ్రమలు వంటి అధిక డిమాండ్ ఉన్న రంగాల్లో ఉద్యోగానికి ఉపయోగపడే స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలకు ప్రాధాన్యం.

ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ గా అభివృద్ధి చేసే కార్యక్రమాలు కూడా యువతకు నూతన సాంకేతిక నైపుణ్యాలు అందించే దిశలో ఉన్నాయి.

లియువతకు జాబ్ మేళా

ఉద్యోగాలు కోరుకునే యువతను ప్రైవేట్ కంపెనీలతో అనుసంధానం చేసేందుకు జాబ్ మేళా నిర్వహిస్తుంది.

2026లో యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా తో పాటు కెరియర్, స్కిల్ డే వంటి కార్యక్రమాలు నిర్వహించింది.

యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

క్రీడల్లో ప్రతిభ ఉన్న యువతకు శిక్షణ, విద్య, కెరీర్ అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో క్రీడా మౌలిక వసతులు, స్పోర్ట్స్ యూనివర్సిటీకి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. యువతలో నాయకత్వ అభివృద్ధి యూత్ లీడర్ షిప్, సమ్మిట్, కెరియర్, స్కిల్ డే,స్పోర్ట్స్ డే వంటి కార్యక్రమాల ద్వారా యువతలో నాయకత్వం, కెరీర్ అవగాహన, నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు చేపడుతున్నారు.

రాజీవ్ యువ వికాసం పథకం,నిరుద్యోగ యువతను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యమకర్తలుగా, ఉద్యోగాలు సృష్టించే వారిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రారంభం.

౨ాజ, ౨ూ, దీజ, మైనారిటీ వర్గాల యువతకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం/సబ్సిడీతో రుణాలు.

పథకం కింద గరిష్ఠంగా ?3 లక్షల వరకు సహాయం అందించే విధానం ప్రకటించబడింది.

2026–27 బడ్జెట్‌లో రాజీవ్ యువ వికాసానికి ?5,800 కోట్లు కేటాయించడం జరిగింది. యువతే తెలంగాణ భవిష్యత్తు విద్య, నైపుణ్యం, ఉద్యోగం, స్వయం ఉపాధి, క్రీడలు, నాయకత్వం -- ప్రతి రంగంలో యువతకు అవకాశాలు కల్పిస్తూ యువ తెలంగాణ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

యువతకు ఉద్యోగం మాత్రమే కాదు

ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదిగే అవకాశాలను కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

యువత కోసం --యువ తెలంగాణ కోసం

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ యువత విధానం ఉద్యోగాలు, స్వయం ఉపాధి, నైపుణ్య శిక్షణ, పారిశ్రామిక అవకాశాలు క్రీడలు,నాయకత్వ అభివృద్ధి. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యమని వారు తెలిపారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలు వేముల ప్రశాంత్ రెడ్డి చేసిన దౌర్జన్యాలు ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

**నిజామాబాద్ :** పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమని మెడికవర్ హాస్పిటల్స్ జనరల్ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ ఆనంద్ మాలు, డైటీషియన్ శ్రీలేఖ అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 7 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించే 'జాతీయ పోషణ వారోత్సవాలు' సందర్భంగా హాస్పిటల్‌లో మాట్లాడారు.

**జీవనశైలే వ్యాధులకు కారణం..**

మన జీవనశైలే సర్వరోగాలకు కారణమని వైద్యుడు ఆనంద్ మాలు అన్నారు. నేటి జీవనశైలిలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం వల్ల టైప్–2 మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (బీపీ), గుండె సంబంధిత సమస్యలు, ఊబకాయం వంటి వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సమతుల్య ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గి, తరచూ ఇన్?ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది అని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఏడాదికి ఒకసారైనా విటమిన్ డీ, విటమిన్ బీ--12, ఐరన్, హిమోగ్లోబిన్ శాతాన్ని పరిశీలించుకోవాలని తెలిపారు. ప్యాక్ చేసిన, జంక్ ఫుడ్, మితిమీరిన ఉప్పు, నూనె, చక్కెర కలిగిన పదార్థాలను తగ్గించాలని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం లేదా నడక తప్పనిసరి అని సూచించారు.

**ప్లేట్ పద్ధతిలో పోషకాలు సమకూరాలి**

డైటీషియన్ శ్రీలేఖ మాట్లాడుతూ పోషకాహారం అంటే ఖరీదైన ఆహారం కాదని, మనకు స్థానికంగా లభించే సహజ సిద్ధమైన పదార్థాలతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చన తెలిపారు.



ప్రతిరోజూ ఆహారంలో పప్పు ధాన్యాలు, గుడ్లు, పనీర్, మొలకెత్తిన విత్తనాలు ఉండేలా చూసుకోవాలన్నారు. జొన్నలు, రాగులు, సజ్జలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని పేర్కొన్నారు. రోజువారీ భోజనంలో ఆకుకూరలు, తాజా కూరగాయలు కాల అనుగుణంగా లభించే పండ్లను తీసుకోవాలన్నారు. రోజుకు 2.5 నుండి 3 లీటర్ల నీరు తాగాలని సూచించారు. అలాగే మెడికవర్ హాస్పిటల్స్ యాజమాన్యం తరపున సెంటర్ హెడ్ స్వామి మాట్లాడుతూ జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ ఆస్పత్రి ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక పోషకాహార కౌన్సెలింగ్ హెల్ప్ డెస్క్ అందుబాటులో ఉంచామన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకుని సూచించారు

# భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**నిర్మల్ :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వాటి పరిష్కార ప్రగతిని పరిశీలించారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పెండింగ్ కేసులన్నింటినీ క్లియర్ చేయాలని



స్పష్టం చేశారు. ఏదైనా సాంకేతిక లేదా ఇతర కారణాలతో దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే, తిరస్కరణకు గల స్పష్టమైన కారణాలను రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 22ఏ (22ూా) నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ 'డ్రాగన్'లో షాహిద్ కపూర్, ఆలియా భట్?


ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న హై–వోల్టేజ్ యాక్షన్ ప్రాజెక్ట్ 'డ్రాగన్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, ప్రముఖ నటి ఆలియా భట్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించిన వార్తలు అటు బీ టౌన్‌తో పాటు ఇటు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ఇందులో షాహిద్ కపూర్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించనుండగా, ఆలియా భట్ కీలకమైన పాత్రలో ఎన్టీఆర్ సరసన నటించనున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించేందుకు సిద్ధమవుతున్న ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో మరియు టాలీవుడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ ప్రాజెక్ట్‌ను ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్, యువ సుధా ఆర్ట్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# టాలీవుడ్‌లో 'లాలో' రీమేక్.. శ్రీకృష్ణుడిగా విజయ్ దేవరకొండ?



గుజరాతీలో సంచలన విజయం సాధించి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించిన 'లాలో -- కృష్ణ సదా సహాయతే' సినిమా తెలుగు రీమేక్‌కు సంబంధించిన వార్తలు టాలీవుడ్‌లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి రోజుకో కొత్త పేరు తెరపైకి వస్తుండటంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. అంకిత్ సకియా దర్శకత్వంలో రూపొందిన ఈ డివోషనల్–డ్రామా చిత్రం గుజరాతీలో రూ. 100 కోట్లకు పైగా వసూలు చేయగా, ఈ సినిమా తెలుగు రీమేక్ హక్కులను ప్రముఖ నిర్మాత దిల్ రాజు దక్కించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొదట ఈ చిత్రంలో కీలకమైన శ్రీకృష్ణుడి పాత్రలో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తారంటూ జోరుగా ప్రచారం జరగగా, తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం ఆ స్థానంలో రౌడీ హీరో విజయ్ దేవరకొండ కనిపించనున్నాడని ప్రచారం ఊపందుకుంది. 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో ఇప్పటికే అలరించిన విజయ్ దేవరకొండ, ఇప్పుడు శ్రీకృష్ణుడి పాత్రలో నటించనున్నాడనే వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. సాధారణ ఆటో డ్రైవర్ జీవితంలో జరిగే ఊహించని పరిణామాలు, ఆధ్యాత్మిక అనుభవాలు, శ్రీకృష్ణుడి నేతృత్వంలో సాగే ఆత్మశోధన ఈ చిత్ర ప్రధానాంశం కావడంతో తెలుగు ప్రేక్షకుల భావోద్వేగాలను హత్తుకోవడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. దిల్ రాజు నిర్మాణంలో, విజయ్ దేవరకొండ లాంటి యూత్ ఫాలోయింగ్ ఉన్న హీరో ఈ శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారనే ప్రచారంపై మేకర్స్ నుండి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ప్రశాంత్ నీల్ మూవీకి సెన్సార్ కష్టాలు.. రివైజింగ్ కమిటీని ఆశ్రయించిన '418' టీమ్!




అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పణలో తెరకెక్కిన హారర్ సినిమా '418' సెన్సార్ బోర్డు అడ్డంకులను ఎదుర్కొంటోంది. ఈ సినిమాలో హారర్ సీన్లు ఎక్కువగా ఉన్నాయంటూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ అభ్యంతరం తెలపడంతో, మేకర్స్ రివైజింగ్ కమిటీని ఆశ్రయించారు. కిర్తన్ నాడగౌడ దర్శకత్వం వహించిన ఈ చిత్రం జూలై 31నే విడుదల కావాల్సి ఉండగా, సెన్సార్ సమస్యల కారణంగా వాయిదా పడింది. అయితే సర్టిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత కొత్త విడుదల తేదీని ప్రకటించనున్నారు.వీశీజఱవం ఈ చిత్రంలో సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రశాంత్ నీల్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన కిర్తన్ నాడగౌడ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నాడు. అయితే ఒక హారర్ చిత్రంలో హారర్ ఎలిమెంట్స్ ఎక్కువగా ఉన్నాయని సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలపడం పట్ల నెటిజన్లు సోషల్ మీడియాలో సంధిస్తున్నారు. 'హారర్ సినిమాలో హారర్ సీన్లు కాక ఇంకేముంటాయి?' అంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ చేస్తున్నారు.

# చదువు మధ్యలో ఆపినందుకు ఇప్పటికీ బాధగా ఉంది - కరీనా కపూర్



బాలీవుడ్ ప్రముఖ నటి కరీనా కపూర్ తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేయలేకపోయాననే లోటు తనలో ఇప్పటికీ ఉండిపోయిందని అన్నారు. సినిమాలపై ఉన్న మక్కువతో చదువును మధ్యలోనే ఆపేయడం పట్ల ఆమె తాజాగా విచారం వ్యక్తం చేశారు. కేవలం 19 ఏళ్ల వయసులో, 2000 సంవత్సరంలో అభిషేక్ బచ్చన్ సరసన 'రెఫ్యూజీ' సినిమాతో నటిగా తెరంగేట్రం చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా సినిమాలపైనే దృష్టి పెట్టడంతో పదకొండవ తరగతితోనే చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చిందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన వ్యక్తిగత అనుభవం దృష్ట్యా, తన కుమారులు ముందుగా చదువును పూర్తిగా ముగించుకున్న తర్వాతే తమకు ఇష్టమైన రంగాల వైపు అడుగులు వేయాలని కోరుకుంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఇక భారతదేశంలో బాలికల విద్యను ప్రోత్సహించేందుకు యూనిసెఫ్ తనను సంప్రదించినప్పుడు, తన విద్యాభ్యాసం అసంపూర్తిగా మిగిలిపోయిందనే వెలితి కారణంగానే తాను ఆ ఉద్యమంతో మానసికంగా మరింతగా కనెక్ట్ అయ్యానని తెలిపారు. హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రనటిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కరీనా, ప్రస్తుతం మేఘనా గుల్జార్ దర్శకత్వంలో పృథ్వీరాజ్ సుకుమారన్‌తో కలిసి నటిస్తున్న దైరా (ఋఋఎతీఋ) చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

# 'వీర ధీర సూరన్' దర్శకుడితో కమల్ హాసన్ కొత్త మూవీ!



కోలీవుడ్‌లో ఓ సరికొత్త క్రేజీ కాంబినేషన్ సెట్స్ పైకి రానుంది. 'చిత్తా', 'వీర ధీర సూరన్' వంటి విభిన్న చిత్రాలతో టాలెంటెడ్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్న ఎస్.యు. అరుణ్ కుమార్ తాజాగా విశ్వనటుడు ఉలగనాయగన్ కమల్ హాసన్‌తో సినిమా చేయబోతున్నాడు. కమల్ హాసన్ సొంత నిర్మాణ సంస్థ రాజ్‌కమల్ ఫిలింస్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. సహజమైన భావోద్వేగాలు, సరికొత్త కథాంశాలతో ప్రేక్షకులను మెప్పించడంలో ప్రత్యేక శైలి కలిగిన ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో కమల్ హాసన్ నటిస్తుండటంతో ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన టెస్ట్ షూట్ స్టిల్స్ సోషల్ మీడియాలో లీకై నెట్టింట తెగ వైరల్ కాగా, తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందులో కమల్ హాసన్ మునుపెన్నడూ చూడని సరికొత్త మాస్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. సాధారణ రొటీన్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా, బలమైన కంటెంట్ మరియు రియలిస్టిక్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ ప్రాజెక్ట్ ఉండబోతున్నట్లు సమాచారం. చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు అలాగే సాంకేతిక నిపుణుల జాబితాను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967